31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు : 8

## ప్రజాసేవే లక్ష్యంగా అభివృద్ధి చేయాలి

◆నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 26 :** మండల గ్రామాల్లో ప్రజలు నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గలకు వారిపై నమ్మకంతో ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని గ్రామాల అభివ ృద్ధి చేసి చూపించాలని కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం వెల్లుల గ్రామ సర్పంచ్ గూడూరి తిరుపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు,కోమిరెడ్డి విజేయ్ ఆజాద్ పాల్గొన్నగా జ్యోతి ప్రజ్వలణ జరిపి కార్యక్రమన్ని ప్రారంభించారు . ఈ మేరకు తాజా సర్పంచ్

2లో

# తెలంగాణలోనే కరీంనగర్ ముందుండాలి

◆రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం

◆కాకా స్మారక టోర్నీ గ్రామీణ క్రీడాకారులకు వరం

◆నాన్న గారి ఆశయం ఎంతో గొప్పది : మంత్రి వివేక్

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 26 :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జీ వెంకటస్వామి స్మారక తెలంగాణ అంతర్ జిల్లా టీ-20 లీగ్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముందుండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ క్రీడాకారులతో అన్నారు.కరీంనగర్లోని అలుగునూర్లో గల వెలిచాల జగపతిరావు మెమోరియల్ క్రికెట్ స్టేడియంలో కాకా వెంకటస్వామి తెలంగాణ అంతర్ జిల్లా టీ-20 లీగ్ ఫైనల్ మ్యాచ్ శుక్రవారం జరగ్గా..ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం,వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.ముందుగా కాకా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..మూడు రోజుల క్రితం మహబూబ్నగర్‌లో లీగ్ ప్రారంభమైందన్నారు.విశాఖ ఇండస్ట్రీ స్పాన్సర్గా ఈ క్రికెట్ లీగ్ జరుగుతోందనీ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇది ఎంతో మంచి అవకాశమని పేర్కొన్నారు. ఉప్పల్లో వివేక్ వెంకట్ స్వామి క్రికెట్ స్టేడియానికి అంకురార్పణ చేసిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన.. గతంలో మన రాష్ట్రం నుంచి హర్షద్ అయూబ్, శివలాల్, అజారొద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్ లాంటి క్రీడాకారులు తెలంగాణ కీర్తిని భారతదేశానికి చాటారన్నారు. ఇప్పుడు సిరాజ్, తిలక్ వర్మ లాంటి వారు దేశానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారని వారి స్పూర్తితో క్రీడాకారులు రాణించాలని సూచించారు. హైదరాబాద్లో క్రికెట్ స్టేడియం మాదిరిగానే కరీంనగర్లో క్రికెట్



స్టేడియం నిర్మిస్తామనీ,ఇందుకోసం హుస్నాబాద్‌లో 20ఎకరాల స్థలం కేటాయించి,అక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.అంతకుముందు మంత్రి వివేక్ మాట్లాడుతూ..వెంకట స్వామిగారి పేరు మీద జరుగుతున్న ఈ మెమోరియల్ టీ-20 లీగ్ అద్భుతంగా జరిగి, నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందన్నారు."కేడీసీఏ చైర్మన్ ఆగం రావు నిజంగానే చాలా ప్యాషనెట్ క్రికెటర్. క్రికెట్ ఎక్కడ ఉంటే ఆగమరావు అక్కడ ఉంటారు. డిస్ట్రిక్ట్ లో అన్నిచోట్ల కూడా క్రికెట్ని ప్రోత్సహించాలని హెచ్సీఏలో ఎప్పుడూ గొడవ పడేవాడు.నిధులు ఎక్కువ ఇవ్వాలనీ,డిస్ట్రిక్ట్ క్రికెట్ ప్రోత్సహిం చాలని అపెక్స్ కౌన్సిల్లో, ఇంకా వేరే ఫోరమ్స్‌లో ఎప్పుడు మాట్లాడేవారు" అని అన్నారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా తాను ఉన్నప్పుడు మేమందరం కలసి ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ పెట్టాలనే ఆలోచన చేశామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాకా మెమోరియల్ టోర్నీ నిర్వహించినప్పుడు ఇది రాష్ట్రవ్యాప్తంగా చేస్తే బాగుంటుం దనే ఆలోచనతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి, విశాఖ ఇండస్ట్రీస్ ద్వారా ఈ టోర్నీని నిర్వహిస్తున్నామన్నారు. కాకా వెంకటస్వామి స్పోర్ట్స్ డెవలప్ చేయాలనీ, రాష్ట్రంలో స్పోర్ట్స్కి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పేవారనీ, విశాఖ ఇండస్ట్రీస్ తరఫున రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంకు స్పాన్సర్ కూడా చేయించారని గుర్తు చేసుకున్నారు. బీసీసీఐకి ట్యాక్స్ బెనిఫిట్స్ రావాలని చెప్పి మన్మోహన్ సింగ్, చిదంబరం గారితో కొట్లాడి ట్యాక్స్ బెనిఫిట్స్ తీసుకొచ్చిన ఘనత కాకా వెంకటస్వామి గారిదేనన్నారు.ఈరోజు బీసీసీ ఫైనాన్స్ అంత స్ట్రాంగ్ గా ఉందంటే ఆ రోజుల్లో కాకా వెంకటస్వామి చిన్న కాంట్రిబ్యూషన్ అందులో ఉందన్నారు.



**ఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన మంత్రులు..**

కరీంనగర్-రాజన్న సిరిసిల్ల జిల్లా జట్ల నడుమ ఫైనల్ మ్యాచ్ జరగ్గా, మంత్రులు టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. టాస్ గెలిచిన కరీంనగర్ జట్టు మొదట బాటింగ్ చేయడానికి నిర్ణయించుకుని నిర్ణీత 20 ఓవర్లలో 170 పరుగులకు 5వికెట్లు కోల్పోయింది. రిత్విక్ సూర్య 91 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన రాజన్న సిరిసిల్ల జట్టు 125 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. ఇర్షాద్ పాషా 3వికెట్లు హర్షద్, సార్థక్ తలో రెండేసి వికెట్లు తీశారు. అత్యధిక పరుగులు చేసిన కరీంనగర్ బ్యాటర్ సూర్యకు హెచ్సీఏ ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్, అడ్హక్ కమిటీ చైర్మన్ ప్రకాష్ చంద్ జైన్, సీనియర్ మెంబర్ ధన్ రాజ్ జైన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆగంరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ మురళీధర్ రావు, వైస్ ప్రెసిడెంట్స్ మహేందర్ గౌడ్, మనోహర్ రావు, ట్రెజరర్ శ్రావణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అజిత్, హరికృష్ణ, సాగర్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు

◆జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 26 :** సీనియర్ సిటీజేన్లు, పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం వారి సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,అసంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము, పి.సి. హన్మంతరెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు తదితరులు చేస్తున్న సేవలను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని,జిల్లా కేంద్రంలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా భవనం కోసం కేటాయించాలని, నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని, 2024 ఏప్రిల్ నుంచి రిటైర్మెంట్ అయిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాలు వెంటనే చెల్లింపు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని

2లో

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి


◆జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26 :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు. నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గణితం,సైన్స్ సబ్జెక్టులపై

2లో

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు ఎంపికైన ముకుంద ప్రణవ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్‌కు చెందిన ముకుంద శ్రవణ్ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు ఎంపికయ్యారు.లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్,జాతీయ రికార్డు,ప్రణవ్ ముకుంద 30 నిమిషాల్లో అత్యధిక సంఖ్యలో రౌండ్‌హౌస్ కిక్స్ (మావాషి గెరి) – 23 నవంబర్ 2025న 927 మంది పాల్గొనేవారి ద్వారా 8,55,460 కిక్స్ సాధించబడ్డాయి.విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన “30 నిమిషాల్లో అత్యధిక సంఖ్యలో రౌండ్‌హౌస్ కిక్స్” అనే కార్యక్రమంలో 10 రాష్ట్రాల నుండి 927 మంది పాల్గొని మొత్తం 8,55,460 కిక్స్ సాధించారు. ఈ కార్యక్రమం 23 నవంబర్ 2025న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది.ఈ కార్యక్రమంలో 8 ఏళ్ల నుండి 70 ఏళ్ల వయస్సు గల వారు పాల్గొన్నారు. వీరిలో ఎల్లో బెల్ట్ నుండి 7వ డాన్ బ్లాక్ బెల్ట్ స్థాయి వరకు ఉన్న మార్షల్ ఆర్టిస్టులు ఉన్నారు.వత్సల కౌల్ బెనర్జీ ఎడిటర్,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్.ఈ అద్భుతమైన విజయానికి ప్రణవ్ ముకుందకి మరియు మొత్తం బృందానికి అభినందనలు తెలిపారు.

## పెగడపల్లి రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**-హుండీ ఆదాయం రూ.95 వేలు**



**చురకలు ప్రతినిధి, పెగడపల్లి, డిసెంబర్ 26 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ ఆదాయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు.హుండీ ద్వారా రూ.95657 నగదు,మిశ్రమ వెండి,రాగి సమకూరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్,ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షులు గర్వందుల శేఖర్‌గౌడ్,కోశాధికారి భోగ గోపీకృష్ణ,సభ్యులు కిషన్ రావు,సత్తయ్య,మల్లికార్జున్, భక్తులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు



**మొదటి పేజీ తరువాయి...**కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, పెన్షనర్స్ జిల్లా సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు, కే.సత్యన్నారాయణ,వెలముల ప్రకాశ్ రావు,సిగిరి తిరుపతి,ఎమ్.డి.యాకూబ్,మానాల కిషన్,కట్ట గంగాధర్,కందుకూరి సత్యనారాయణ,ఎమ్.డి.ఏఏక్బాల్,సయ్యద్ యూసుఫ్,బి.రాజేశ్వర్,నాయిని సంజీవ రావు,విఠల్,పబ్బా శివానందం, వొజ్జల బుచ్చి రెడ్డి,జిల్లా,డివిజన్ల, మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా అభివృద్ధి చేయాలి



**మొదటి పేజీ తరువాయి...** గూడూరి తిరుపతి ప్రమాణ స్వీకారం పూర్తయ్యాక నూతన పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసి సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలను అభివ ృద్ధిలో ముందుంచడానికి ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వ పక్షాన ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కుంట నర్సారెడ్డి ముఖ్యమంత్రి సహాయ ద్వారా మంజూరైన రూ,25వేల చెక్కును బాధిత కుటుంబనికి అందజేసి,ఎస్డిఫ్ నిధుల నుండి మంజూరైనా వెల్లుల రామచంద్రంపేట మున్నూరు కాపు సంఘ భవనానికి రూ 3లక్షలు,విట్టంపేట విడీసీ భవనానికి రూ 4లక్షల ప్రొసీడింగ్ పత్రాలను వారికీ అందజేశారు. అలాగే వెల్లుల మహాలక్ష్మి టెంపుల్ వెళ్లే రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రోడ్డుగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిరెడ్డి రాజేష్, వార్డ్ సభ్యులు,మాజీ జెడ్పిటీసి ఆకుల లింగారెడ్డి,తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ గ్రామీణ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

**మొదటి పేజీ తరువాయి...**దృష్టి పెట్టాలని అన్నారు.నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు.అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు,ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు.పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిద్దాలని సూచించారు.తాను గతంలో సైంటిస్ట్‌గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్,జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం,సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు,నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి,నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు, ఆర్ వెంకటేశ్వరరావు, ఎన్ దేవేందర్, గంగారాం, శంకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదోళ్ల పార్టీ : సిపిఐ నేత గోవిందు రవి

**-ఎర్రజెండా ఆవిష్కరించిన సిపిఐ నేత గోవిందు రవి**

**-హుజురాబాద్ సిపిఐ వందో ఆవిర్భావ దినోత్సవం**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 26 :** తమది నిరుపేదల పార్టీ అని, కార్మికుల, కర్షకుల హక్కులకోసం ఉద్యమించే పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి గోవిందు రవి అన్నారు. సి పి ఐ వందో ఆవిర్భావదినోత్సవం హుజురాబాద్లో శుక్రవారం జరిగింది. స్థానిక పట్టణంలో పార్టీ జెండాను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో రాచరిక పాలన అంతమొందించి ప్రజాస్వామ్య పరిపాలనకు నడుం బిగించిన పార్టీ సిపిఐ అని, తమ పార్టీ నాడు అనేక త్యాగాలు చేసిందని, ఉరికొయ్యలను సైతం ముద్దాడిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిందని, దున్నేవాడికి భూమి కావాలని, ప్రభుత్వం ప్రజలందరికీ కనీస అవసరాలు కూడు గూడు గుడ్డ అందించాలనే ఎజెండా ప్రభుత్వాల ముందుంచి సాధించడంలో క్రియాశీలకమైన పాత్ర సిపిఐ పోషించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని, అన్నింటికి ఎర్రజెండానే ప్రత్యామ్నాయమని, గ్రామ గ్రామాన సిపిఐ ని విస్తరిస్తామని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత రాంగోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, రమేష్, మల్లేష్, మలయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఎల్లారెడ్డిపేట హైస్కూల్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 26 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత కొద్ది నెలలుగా ఎల్లారెడ్డిపేట శివారు ప్రాంతంలో గంజాయి విక్రయానికి యత్నించిన వ్యక్తులను, యువకులను పోలీసులు పట్టుకొని వారి వద్దనుండి కొన్ని గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్న సంఘటనలు తెలిసిందే. గంజాయి సేవించే వారిని,విక్రయించిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినా గంజాయి విక్రయాలు ఆగడం లేదన్నది స్పష్టం అవుతుంది.తాజాగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్ పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సెలవు దినంలో కొందరు వ్యక్తులు గంజాయి సేవించినట్లు సమాచారం.పాఠశాల పరిసరాలలో గంజాయి సేవించే మిషన్ విడి భాగాలు పడి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.పాఠశాలను అడ్డగా చేసుకోనీ కొందరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు,అక్కడే మిషన్ ద్వారా గంజాయి సేవిస్తున్నట్లు తెలిపే ఆధారాలు పాఠశాల ప్రాంగణంలో పడి ఉండటాన్ని బట్టి తెలుస్తుంది.పాఠశాలలో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లినట్లు, పోలీసులను గమనించిన వ్యక్తులు భయంతో గంజాయి సేవించేందుకు ఉపయోగించే యంత్రాన్ని,పైప్‌ను అక్కడే వదిలి పారి పోయినట్లు అక్కడ పడివున్న చెప్పులను,సిగరెట్ ముక్కలను బట్టి తెలుస్తుంది.ఎల్లారెడ్డి పేట మండలంలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు సాగుతున్నట్లు వీటిని బట్టి తెలుస్తుంది.గంజాయి కి యువకులు, విద్యార్థులు బానిసలు కావద్దని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్న ఫలితం లేకుండా పోతుంది.గంజాయి సేవించే,విక్రయించే వారి మూలంగా పలు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వుంటుందని పోలీసులు హెచ్చరిస్తున్నా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ప్రాంతాలలో గంజాయి విక్రయాలు, సేవనం ఆగడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో గంజాయి విక్రయాలను పూర్తిగా నిరోధించాలని ,గంజాయి విక్రయదారులు ఎవరన్నది గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టా లని పోలీస్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరణకు కొత్త ఒరవడి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 26 :** ఆంధ్రప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కోరుట్లలో ఘనంగా జరిగింది. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో, వివిధ మత పెద్దల సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా మత సామరస్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని నర్సింగరావు పేర్కొన్నారు.కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన కోరుట్ల ఆంధ్రప్రభ ఆర్‌సీ ముబీన్ ను ఈ సందరరేగా ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి భేషజాలకు తావులేకుండా, ఎవరికి తలొగ్గకుండా ప్రజాసమస్యలనే ప్రధాన ఎజెండాగా తీసుకుని వార్తలు ప్రచురిస్తూ అన్ని వర్గాల ఆదరాభిమానాలు పొందుతున్న ముబీన్ ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు.దినపత్రిక ప్రారంభం నుంచి ప్రజాగొంతుకగా నిలుస్తూ, వివిధ వర్గాలకు అండగా ఆంధ్రప్రభ దినపత్రిక వార్తలను వార్తలుగానే నిష్పక్షపాతంగా ప్రచురిస్తోందని నర్సింగరావు ప్రశంసించారు. ఆంధ్రప్రభ పట్ల తనకు ఎనలేని గౌరవం ఉందని, అలాంటి దినపత్రిక క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రభ యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఆంధ్రప్రభ దినపత్రిక వైభవం మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ముఫ్తీ అబ్దుల్ మోయిజ్ శామ్జీ, రంజిత్ సింగ్ సీమక్, అయ్యప్ప దీక్షాపరుడు రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్తలు బూర్గుల రామస్వామి, కరుణాకర్ రావు, మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, ఎల్. శెట్టి భూమారెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిట్టాపూర్ భూమయ్య,ఐలాపూర్ సత్యనారాయణతో పాటు సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ రూరల్ రిపోర్టర్ మొహమ్మద్ అబ్దుల్ మతిన్, మొహమ్మద్ ఖిజార్, మొహమ్మద్ మాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

**-హాజరైన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 26 :** మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప ఆలయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 29వవార్షిక పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గూడెం గురుస్వామి చక్రవర్తులు పురుషోత్తం కరకమములచే వేద మంత్రోఛరేణతో అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు,మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నేతృత్వంలో మహా పడిపూజలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇంటి నుండి పూలను ఎదురుకోలుగా తీసుకొని వచ్చి గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప మూల విరాట్లకు పుష్పార్చన చేయించి, మహా పడిపూజలో భాగంగా గణపతి,గౌరీ,సుబ్రహ్మణ్యం,కలశ, గంటా,శంకు,అఖండ జ్యోతి అయ్యప్పకు పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం 18మెట్లకు పూజ నిర్వహించారు.అనంతరం పదినిమిట్టాంబడిని వెలిగించి ప్రత్యేక హారతులు స్వామి వారికి ఇచ్చారు. భక్తి పాటలతో భజనలతో భక్తులు అయ్యప్ప నామ సంకీర్తన చేశారు.అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత,అయ్యప్ప గురు స్వాములు మంత్రి అంజయ్య,గంగుల వివేక్,ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకత్ భరత్,చేపూరి రాము, ఉజగిరి శ్రీనివాస్, శీలమంతుల శివ, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి, మణిదీప్ లక్ష్మణ్, బాసెట్టి హరీష్, జిందం శ్రీనివాస్, జెట్టి లక్ష్మణ్, తోట ప్రసాద్, పలువురు స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట లో 2992 గొర్రెలు ,386 మేకలు వెల్గటూర్ లో,120 గొర్రెలు,58 మేకలు, ముత్తునూర్ లో 856 గొర్రెలు,295మేకలకు శుక్రవారం ప్రభుత్వ ఉచితంగానట్టలనివార ణ మందులు త్రాగించినట్లు వైద్యాధికారిణి శ్రీప్రియ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్ల తిరుపతి, బంధమీది కవిత గోపి,కుశనపెల్లి లక్ష్మి పోచయ్య, ఉపసర్పంచ్ లు కోరి గంగయ్య,గంద్ర ప్రతాప్ రావు,అక్ర మాలిక్,వార్డు సభ్యులు,గొర్రెల పెంపకం దారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,డిసెంబర్ 26 :** భీమారం మండలం వెంకటరావుపేట గ్రామంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శుక్రవారం బంగారు దీపక్ సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ కంచి రమేష్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు.అనంతరం బంగారు దీపక్ మాట్లాడుతూ ఈ బాధ్యత అనేది చాలా గొప్పది బాధ్యతను సక్రమంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం కష్టపడి గ్రామ ప్రజల మనసు గెలుచుకొని రానున్న రోజులలో మరొక్క అవకాశం మీకే దక్కే విధంగా మీ యొక్క విధులు నిర్వర్తించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అవినీతి రహిత గ్రామం కోసం చేసే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు తప్పవన్నారు.

## లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకున్న యతాకుల అశోక్



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 26 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామిని శుక్రవారం ప్రాంతీయ పత్రికల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యతాకుల అశోక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తోందని, గోదావరి నది స్నానం అనంతరం స్వామివారి దర్శనం చేయడం ఎంతో ఆనందం,ఆత్మసాంత్వనను కలిగించిందన్నారు. సమాజ హితానికి,చిన్న ప్రాంతీయ పత్రికల అభివృద్ధికి స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## గ్రూప్ 2, 3 ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 26 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పెంటల నరేష్ గ్రూప్ 2, ఇట్టెడి ప్రశాంత్ రెడ్డి గ్రూప్3లో, దిలారి విక్రం గ్రూప్ 3లో ఉద్యోగం సాధించారు. శుక్రవారం వీరిని గ్రామ సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, నాయకులు నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, రాజశేఖర్, శ్రీసు, రాజు, రాకేష్, విపుల్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ గ్రామీణ మేళాను సందర్శించిన రాయికల్ రైతులు



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 26 :** ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం చేసేందుకు జాతీయ కిసాన్ జాగారణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కిసాన్ గ్రామీణ మేళాను రాయికల్ పట్టణానికి చెందిన శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం 20 మంది రైతులు శుక్రవారం సందర్శించారు.గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం లక్ష్యంగా నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళలో వ్యవసాయశాఖ అధికారులు,శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు,మట్టి పరీక్షలు,సేంద్రియ వ్యవసాయం,నీటి సంరక్షణ వంటి అంశాల పై వివరించినట్లు తెలిపారు.ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు,రైతు బీమా పథకాల పై రైతులకు స్పష్టతనిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన విత్తన రకాలు, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులు రైతులను ఆకట్టుకున్నాయి. పలువురు రైతులు తమ అనుభవాలను పంచుకొని,మేళా ద్వారా ఉపయోగకరమైన సమాచారాన్ని పొందామని తెలిపారు.రైతుల ఆదాయం పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి,రైతులు పాతూరి రమాపతి రెడ్డి,మోటకాడి మోహన్ రెడ్డి,కుర్మ మల్లారెడ్డి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి,కుర్మ సుదర్శన్ రెడ్డి, కడపటి రాజేందర్ రెడ్డి, పాతూరి జలపతి రెడ్డి ,జిల్లాల గంగారెడ్డి ,జిల్లాల సుధాకర్ రెడ్డి ,జిల్లాల సతీష్ రెడ్డి, పడిగెల కిషోర్ రెడ్డి, లక్కాడి శ్రీనివాస్ రెడ్డి ,పటేల్ గంగారెడ్డి, కడపటి మోహన్ రెడ్డి ,తురగ నవీన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిందే

**-డబ్ల్యూజేఐ రాష్ట్ర నేతలు కరుణాకర్, ప్రమోద్ కుమార్**

**-డబ్ల్యూజేఐలో చేరిన కొడిమ్యాల పాత్రికేయులు**



**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్ 26 :** అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటిస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరిన సందర్భంగా వారిని స్వాగతించారు. జస్టిస్ కుమారయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో డబ్ల్యూజెఐ నేతలు మాట్లాడుతూ నూతన అక్రెడిటేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అసమంజసంగా, అసంబద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ విషయంలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరు ఆగబోదని స్పష్టం చేశారు. కలసి వచ్చే అన్ని జర్నలిస్టు సంఘాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో తమ సంఘం నిబద్ధతగా పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులను తమ స్వప్రయోజనాల కోసం వాడుకొని వదిలేసే సంఘాల నాయకత్వ తీరు చూసి అనేక మంది తమతో కలిసి రావడానికి ముందుకు రావడం శుభ పరిణామన్నారు. వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం దశాబ్ద కాలానికి పైగా ఎదురుచూపులు చూడడం దురదృష్టకరమన్నారు. కేవలం ఒక సంఘ నాయకుని సలహాలు, సూచనలు ప్రభుత్వం పాటించడం ప్రస్తుతం రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దుస్థితికి కారణమన్నారు. అలాంటి వ్యక్తులను, సంఘాలను దూరం పెట్టని పరిస్థితుల్లో యావత్ జర్నలిస్టు సమాజం ప్రభుత్వానికి దూరమయ్యే ప్రమాదం ఉంటుదని గుర్తు పెట్టుకోవాలన్నారు. దీనిని ప్రభుత్వంలోని పెద్దలు పరిశీలించి ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కొడిమ్యాల మండల వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి యూనియన్ నేతలు కరుణాకర్, ప్రమోద్ కుమార్, కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



# ధూప దీప నైవేద్య అర్చక చైతన్య యాత్ర



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 26 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శుక్రవారం రోజు నిర్వహించిన ధూప దీప నైవేద్యార్థక సదస్సు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర దూపదీప నైవేద్యాఅర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ పాల్గొన్నారు. ఈ సమావేశాలు తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకులు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డుల సాధన కొరకు, ప్రతి జిల్లాలో ప్రత్యేక అర్చక భవనం ఏర్పాటు చేయటానికి కలసి పోరాడాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మాట్లాడుతూ డిడిఎన్ అర్జకుల వేతనం 35 వేల రూపాయలకు పెంచాలని, ప్రతినెల 5వ తేదీలో లోపు వేతనం ఇవ్వాలని, అర్చక సంక్షేమ పథకాల అవగాహన కల్పించాలని, హైదరాబాద్ బర్కత్పూర్ లో నిరుపయోగంగా ఉన్న అర్చక భవనం మరమ్మతులు చేయించి డిడిఎన్ అర్చకులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ శ్రీరంగం గోపి కృష్ణమాచార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావర్జుల ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి టి శ్రీనివాస మూర్తి వెగ్గళం సంతోష్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మాధవాచార్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకవరం మఠం శివప్రసాద్, పాటిమెట్ల శివప్రసాద్, భస్మాంగి శంకరయ్య,దరూర్ కృష్ణమాచార్యులు,కొండమాచార్యులు, పరాంకుశం రమేష్, గొంగళ్ళ రవికుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఐదు వందల మంది అర్చకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ




**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 26 :** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి నర్సవ్వకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 11 వేల విలువ చెక్కును మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లిపూర్ సర్పంచ్ ఎంబారి గౌతమి-వెంకటేష్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురూలింగు వినయ్,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3లో ఉద్యగం సాధించిన యువకుడికి సన్మానం



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 26 :** గతంలో మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-3 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి సీనియర్ అకౌంటెంట్ ఫైనాన్స్ లో అధికారిగా ఎన్నికైన బొడ్డుపెల్లి విజయ్ ను మల్లాపూర్ మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గున్నాల శ్రీనివాస్, కొడిమ్యాల రాజేంధర్, బొండుగుల హరిష్, బొండుగుల హరిష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ చైతన్య రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు కృష్ణ చైతన్య రెడ్డికి ఫక్రుద్దీన్‌కు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇవ్వాలని ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి రాష్ట్ర పరిశీలకులు కృష్ణ చైతన్య రెడ్డికి ఫక్రుద్దీన్ కు తన దరఖాస్తును అందజేశారు.

# మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంథని మండలం కన్నాలలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు.కన్నాల గ్రామానికి సంబంధించి నాగారం బస్టాండు నుండి కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులకు 2. 50 కోట్ల రూపాయల నిధులు అలాగే కన్నాల నుండి మల్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి 1.80 కోట్ల నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య



యాదవ్ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కన్నాల గ్రామానికి రెండు కీలకమైన రోడ్లు మంజూరు చేసిన శ్రీధర్ బాబు కి జీవితాంతంరుణపడి ఉంటాను అని ధన్యవాదాలు తెలియజేశారు మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు కన్నాల గ్రామానికి ప్రత్యేక శ్రద్ధతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోయిల రాజయ్య మాజీ సర్పంచ్ బెల్లంకొండ పుల్లారెడ్డి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడుఐలి ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వార్డు సభ్యులు వంగల కీర్తన పరుశవేన అని ల్ తోట శ్రావణ్ రామగిరి సంపత్ కిసాన్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసుగుల రమేష్ రెడ్డి కావటి సందీప్ ఉడుత పర్వతాలు యాదవ్ చిదురాల సురేందర్ రెడ్డి బెల్లంకొండ ప్రభాకర్ రెడ్డి బెల్లంకొండ భూమారెడ్డి ముసుగుల జగ్గారెడ్డి కావట్ సతీష్ జంగిలి శ్రీనివాస్ పోయిల కిట్టు అయిలి శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26 :** ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి ప్రజా జీవితంలో సౌమ్యుడిగా అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య,అసంపల్లి వాసు, శభానా మహమ్మద్,శ్రీధర్ రెడ్డి,తోట అంజయ్య,ముల్కల కవిత,అట్టెపు వేణు,అష్రఫ్,మహమ్మద్ భారీ,బషీర్, మసూద్,మాసూమ్ ఖాన్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 26 :**

భారతదేశంలో వందేళ్ళ సుదీర చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది పోరాట వీరులను త్యాగం చేసిన సిపిఐ,100 సంవత్సరాలుగా పేద ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు చేస్తున్న పార్టీ సీపీఐ అని సిపిఐ వీణవంక మండల కార్యదర్శి ఇజ్జిగిరి రాంగోపాల్ అన్నారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల కార్యదర్శి రాంగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ..కార్మికుల, రైతుల, విద్యార్థి, యువజనుల పక్షాన మహాత్తరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించడం చరిత్ర సిపిఐకి ఉందని హైదరాబాద్ సంస్థానంలో రాచరిక పాలన అంతముందించి ప్రజాస్వామ్య పరిపాలనకు నడుం బిగించిన సిపిఐ పార్టీ అశేష త్యాగాలను చేసింది. ఉరికొయాలను ముద్దాడింది. ప్రపంచం గర్వించే విధంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచే విధంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది సిపిఐ. దున్నేవాడికి భూమి కావాలని ప్రభుత్వం ప్రజలందరికీ కనీస అవసరాలు




అయినా కూడు, గూడు ,గుడ్డ ఏర్పాటు చేయాలనే కార్యక్రమ ఎజెండా నీ ప్రభుత్వాల ముందు పెట్టీ వాటిని సాధించడంలో క్రియాశీలకమైన పాత్ర సిపిఐ పార్టీ పోషించింది.సిపిఐ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రత్నాకర్,బుర్ర సతీష్, బాలగోని చిరంజీవి, తాటికంటి ప్రకాష్, పుదరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కేశాపూర్ గ్రామం నుండి 41 రోజుల దిక్ష కాలం ముగించుకోని శుక్ర వారం సౌడల వినోద్



గురుస్వామి కరకమములచే ఇరుముడీ కట్టించుకోని శబరిమలకు బయలు దేరారు.బయలుదేరిన వారిలో గురుస్వాములు సతీష్, రామరాజు, మల్లేష్, శ్రీధర్,అనంత్ నర్సయ్య,రామస్వామి, సత్యం,కళ్యాణ్,నాగార్జున, రవికాంత్, వెంకటస్వామి,అన్నం చిన్ని,గొల్ల మల్లయ్య తదితరులు బయలు దేరారు.

### అక్కపల్లి నుండి నంది విగ్రహం వరకు

# రోడ్డుకు ఇరువైపుల చెత్తాచెదారం తొలగింపు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామం నుండి వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారి వద్ద గల నంది విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు శు క్రవారం తొలగించి వేయించి శుభ్రం చేయించారు.అక్క పెల్లి గ్రామస్తుల , అటో కార్మికుల,వాహనదారుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఉప సర్పంచ్ మందాటి బాబు వార్డు సభ్యులు శుక్రవారం బ్లేడ్ ట్రాక్టర్‌తో అక్క పెల్లి గ్రామం నుండి వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారి వద్దగల నంది విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి వేయించి శుభ్రం చేయించారు.అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఎండిపోయిన చెట్ల కొమ్మలను కూడా తొలగించి



వేయించారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల కొమ్మల ను చెత్తాచెదారాన్ని తొలగించి వేయించి శుభ్రం చేయించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వర్కుటి రాజు, ఆంజనేయులు,పావని బాలమల్లేష్ ముక్క లింగవ్వ ఎల్లయ్య,మాస ప్రమీల రాజయ్య,పిట్టల లక్ష్మి మోహన్, సుంకరి రవికాంత్ మాజి సర్పంచ్ ముక్క మదు, మాజి ఉప సర్పంచ్ గొగురి ప్రదీప్ రెడ్డి, నేదురి నర్సయ్య పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వర్కుటి శ్రీనివాస్, జంకే లచ్చిరెడ్డి,ముక్క బాలరాజు , కొప్పుల రవీందర్ రెడ్డి, కాకర్ల బాలవ్వ, బత్తులలక్ష్మణ్, చెట్కురి బిక్షపతి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి



### -డైరెక్టర్ ఆపరేషన్స్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** నిర్దేశించిన సమయం లో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు.వారు శు క్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారితో పాటు కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.సాయిబాబా, రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణ తీసుకురాకుంటే రేవంత్ సీఎం అయ్యేవాడా?

**-సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దెబ్బకు.. కాంగ్రెసోళ్లకు భయం పట్టుకున్నది**

**-ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార సంఘాల ఎన్నికలు పెట్టాలంటేనే వణికిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**-సీఎం, మంత్రులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26 :** నాడు చావు నోట్లో తలపెట్టి, స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, గల్లీ నుంచి ఢిల్లీని ఒక్కటి చేసి ఉవ్వెత్తున ఉద్యమించిన, మాజీ సీఎం కేసీఆర్, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను తీసుకురాకుంటే ఈరోజు, సీఎం స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చునే వాడా ఒకసారి ఆలోచన చేసుకోవాలని, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్త ృతస్థాయి సమావేశంలో సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు.సీఎం హోదాలో రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హరీష్ రావు లను లక్ష్యంగా చేసుకొని ఇష్టానుసారంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ఉలిక్కి పడ్డ కాంగ్రెసోల్లకు, కేసీఆర్ ప్రజా క్షేత్రం లోకి వస్తే, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అవుతుందని, సీఎం రేవంత్ రెడ్డి భావించి, నీచపు భాషను ఉపయోగించాడని పేర్కొన్నారు. నక్కకు పులి రంగు వేస్తే, వర్షం కురిసి రంగు వెలిశాక నక్క తన స్వభావాన్ని చాటుతుందని కానీ రంగు వేసినంత మాత్రాన పులి కాలేదన్నారు. రాజకీయాల్లో హుందాతనంగా ఉండాలి కానీ, నీచానికి, దిగజారి పోయి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం అనుకోవాలా లేదా లేబర్ అనుకోవాలా అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెసోళ్ల కు భయం పట్టుకుందన్నారు. పంచాయితీ ఎన్నికల్లో గులాబీ సైనికులు చేసిన పోరాట ఫలితమే కాంగ్రెస్ను భయపడేలా చేసిందన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార ఎన్నికలు ఈ ప్రభుత్వం నిర్వహించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్, సహకార ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పార్టీ క్యాడర్కు దిశా నిర్దేశం చేశారు. అభివ ృద్ధి చేసుకున్న తెలంగాణను, రెండేళ్లలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఘోరంగా నాశనం చేసిందని, కాంగ్రెస్ అవినీతి పాలనతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ఆరోపించారు. తెలంగాణను కాంగ్రెస్ నాశనం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, కాంగ్రెస్ ను అడుగడుగునా అడ్డుకొని, అవినీతి అక్రమాలను ప్రజల్లో తీసుకొని ఎండగడతామని హెచ్చరించారు. డిసెంబర్ చివరి వారంలో ఇచ్చే యాసంగి రైతుబంధును శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్రను కాంగ్రెస్ సర్కారు చేస్తుందని దీన్ని రైతులు గమనించాలన్నారు. ఎన్నికల అప్పుడే కాంగ్రెస్ సర్కారు రైతుబంధు వేస్తుందని అర్థం అయిపోయిందన్నారు. సీఎం హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ చావును కోరుకోవడం శాపనార్థాలు పెట్టడం అది చేతకానోడు మాట్లాడే భాషగా పరిగణించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషలోనే తాము జవాబు ఇవ్వగలమని కానీ, తమకు విజ్ఞత, సంస్కారం ఉందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై జవాబు చెప్పలేక ప్రజలను తప్పుదారి పట్టించే మైండ్ గేమ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డదని ప్రజలు యువకులు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను గమనించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీని శ్రీరామరక్ష అని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వమే కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. గత పది ఏళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు ప్రజలు ఎదుర్కోలేదని కాంగ్రెస్ వచ్చాక సగటు జీవి బ్రతకాలంటే కష్టతరంగా మారిన అంశాలను గుర్తు చేశారు. అందుకే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ సహకార ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే జవాబు ఇవ్వాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగదని తాను హుస్నాబాద్ ను వదిలిపెట్టి వెళ్ళిపోతానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లో అపోహలు పుట్టిస్తున్నారని తాను ఇదే గడ్డమీద నుంచి హుస్నాబాద్ ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవలను అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.



# జీవో నెం. 252 తక్షణమే సవరించాలి

**- జర్నలిస్టుల మధ్య వ్యత్యాసాలను చూపే జీవో నెం. 252 తక్షణమే వెనక్కి తీసుకోవాలి**

**- అర్హులైన జర్నలిస్టులకు ఒకే రకమైన అక్రిడిటేషన్ ఇచ్చే పద్ధతిని కొనసాగించాలి**

**- వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్**



**చురకలు విలేఖరి,వేములవాడ, డిసెంబర్, 26 :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీలో అందరికీ ఒకే రకమైన కార్డులు ఇచ్చే పాత పద్ధతిని కొనసాగించాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 252 తక్షణమే ఉపసంహ రించుకోవాలని వేములవాడ నియోజక వర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఫీల్డ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు అందరికీ గుర్తింపు, గౌరవం, సంక్షేమం, అభ్యున్నతి దక్కాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో రూపొందించిన పాలసీని కొనసాగించాలన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సవాళ్లను పరిష్కరించే దిశగా గత పాలసీకి సరికొత్త మెరుగులు దిద్దాల్సిందిపోయి, ప్రభుత్వమే కొత్త సమస్యలు, వైరుధ్యా లను సృష్టించడం బాధ్యతారాహిత్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక జర్నలిజంలో జర్నలిస్టు వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయ న్నారు. డెస్క్ జర్నలిస్టులు కూడా వ ృత్తిపరంగా ఫీల్డ్ కి వెళ్లి పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో డెస్క్ జర్నలిస్టులు-రిపోర్టర్లు అనే భేదం తుడిచిపెట్టుకు పోయిందన్నారు. అయితే.. జర్నలిస్టులకు వేజ్ బోర్డులు లేవు. కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. ముఖ్యంగా డెస్క్ లో పనిచేసే జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. నెల తిరిగి సరికి జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను పక్కనపెట్టి ప్రభుత్వాలు యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నా యన్నారు. ఒకవైపు వృత్తిపరంగా అనేక సమస్యలు,సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంటున్న జర్నలిస్టుల మధ్య అక్రిడిటేషన్ పేరుతో విభజన తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 195 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 103 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 38 మంది ఉద్యోగులు హాజరై, 29 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, సాయి కృష?, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మహిపాల్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్యారెడ్డి, మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం దంపతులకు ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** శుక్రవారం ఓ.సి.పి-2 ఉపరితల గని ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు లను ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందరరేగా జి.ఎం మాట్లాడుతూ ఓసీ-2 ఉపరితల గని విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ పనులకు నాకు సహకరించిన గౌరవ రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజా ప్రతినిధులకు, కార్మిక సంఘాల నాయకులకు, అధికారులకు, ఉద్యోగులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్, పిట్ సెక్రెటరీలు సురేష్, రామిల్ల మనోహర్, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్ర రావుతో పాటు పాల్గొన్నారు.

# కరాటే శిక్షకులకు సన్మానం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 26 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్లు ప్రవీణ్ కుమార్, నవీన్లను గ్రామ సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణను అందించాలని,తమ వంతుగా ప్రోత్సహం అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెడ రాజశేఖర్,జెడి సుమన్,ఏలేటి చిన్నారెడ్డి, రాజశేఖర్, విశ్వతేజ,రవి,రాజేష్,శ్రీనివాస్,మహేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌కు ఒక సముచిత స్థానం తీసుకువచ్చేందుకు

# సీఎం రేవంత్ రెడ్డి కృషి అమోఘం

**-పెట్టుబడులకు అనేక దేశాల నుంచి గతంలో భిచ్చ మెత్తుకునే వాళ్ళం**

**-రెండు సంవత్సరాల కాలంలో ప్రపంచమే మన వైపు చూసే మాదిరిగా తీర్చిదిద్దినా ఘనత సీఎం రేవంత్ రెడ్డిది కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది**

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26 :** హైదరాబాద్ కు ఒక సముచిత స్థానం తీసుకువచ్చేదుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి అమోఘమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు,ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులను, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శనిగరం బాలరాజు, అక్క పెల్లికి చెందిన పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారాయణపూర్ ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సిరిసిల్ల చేనేత కార్మికులు మగ్గాలపై నేచిన కాటన్ తువ్వాలలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక దేశాల నుంచి పెట్టుబడుల కోసం మనమందరం గతంలో బిచ్చమెత్తుకునే వారమని వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రపంచమే మన వైపు చూసే మాదిరిగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులకు అగ్రిమెంటు జరిగిందన్నారు యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లు లెక్క అనేకమంది యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనేక రంగాల్లో అనేక పెట్టుబడులు పెట్టి విద్యారంగం మొదలుకొని అంతరిక్ష రంగం వరకు పెట్టుబడులు పెట్టడానికి అనేక దిగ్గజాలు హైదరాబాదుకు వచ్చినట్ల ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యువత భలిదానాలు చేసిందని వారి కోసం సి ఎం రేవంత్ రెడ్డి అనతికాలంలోనే ఉద్యోగాలు ఇచ్చిందని రెండు సంవత్సరాలలో లక్ష 10 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్షంతో రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల ఋణమాపి చేశామని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిందని రైతులకు ఇబ్బందులు లేకుండా కానుగోళ్ళు చేపట్టామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్వింటాలుకు పది కిలోల చొప్పున కొనుగోళ్ళలో కోత విదించి రైతులను ఇబ్బందులకు గురిచేసిన వైనాన్ని గుర్తు చేశారు.రైతు భరోసా ఆరువేల చొప్పున రైతులకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ డబ్బులు బెడ్రూంలు ఇస్తామని కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ రెండు సంవత్సరాల కాలంలో ఇళ్ళులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఊరు ఊర మంజూరు చేసిందన్నారు, రెండవ విడత కూడా ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3600 ఇల్లు మంజూరు అయినట్లు అయన చెప్పారు, గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చినదని ఆయన గుర్తు చేశారు. ధనికులతో పాటు పేదవారు కూడా సన్న బియ్యం తినాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నబియ్యాన్ని అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు, తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో దోచుకుని దాసుకున్న సొమ్ముతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుకు వెయ్యి నుంచి మూడు వేల వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిసిల్ల నియోజకవర్గంలో పంచిన ప్రజలు అమ్ముడు పోకుండా కాంగ్రెస్ పార్టీ కి చెందిన సర్పంచులను గెలిపించారని తంగళ్ళపల్లి మండలాన్ని కాంగ్రెస్ పార్టీ , గంభీరావుపేట , వీర్నపల్లి మండలాలను ఇండిపెండెంట్ లు ముస్తాబాద్ మండలాన్ని బిజెపి, కైవసం చేసుకుంటే కేవలం కన్ను లొట్ట భోయిన చందంగా ఎల్లారెడ్డిపేట మండలాన్ని బీఆర్ఎస్ పార్టీ గెలుచుకొందని తొమ్మిది సంవత్సరాలకాలంలో నువ్వు చేసిన అబివృద్ది ఇదేనా అని ఈప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ చంకలు గుద్దుకుంటున్నాడని ఆయన ఎద్దేవ చేశారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ప్రాతినిధ్యం వహిస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీరో ఫలితాలు సాధించిన నువ్వు పిట్ట దొర మాటలు కట్టిపెట్టాలని ఆయన సవాల్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ప్రాతినిధ్యం వహిస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీరో ఫలితాలు సాధించిన నువ్వు ఇప్పటికైనా పిట్ట దొర మాటలు కట్టిపెట్టాలని ఆయన అన్నారు. చెప్పేటోనికి నీకు ఇజ్జత్ లేకున్న కనీసం వినిటోని కన్నా మాకు ఇజ్జత్ ఉండాలని కేటీఆర్ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు,ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యెళ్ళ బాల్రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాడి రాంరెడ్డి బండారి బాల్రెడ్డి గజ్జెల రాజు, రాజి రెడ్డి,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

**-252 జీవోను సవరించే వరకు పోరాటం ఆగదు**

**-జర్నలిస్టులు హక్కులను కాల రాస్తామంటే సహించేది లేదు**

**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా**



**చురకలు ప్రతినిధి,వేములవాడ, డిసెంబర్ 26 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించి నట్లయితే సహించేది లేదని ధ్వజ మెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహారిస్తుందని మండిపడ్డారు.నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, అబ్దుల్ జబ్బర్, దేవ్వేటి ప్రవీణ్, చేకూర్తి నవీన్ లు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం

**-వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26 :** భారత మాజీ ప్రధాని పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ప్రఖ్యాత ఆర్థిక వేత్త స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి కేకే మహేందర్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,యెళ్ళ బాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపూర్ సర్పంచ్ దోమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు నాయకులు పూలమాలు వేసిఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడిగా,నవ భారత శిల్పిగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. నిజాయితీ, దూరదృష్టి, మానవతావాదంతో దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ముఖ్యంగా ఆర్థిక రంగంలో చేపట్టిన సంస్కరణలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని తెలిపారు.డా.మన్మోహన్ సింగ్ ఆలోచనలు,విధానాలు తరతరాలకు మార్గదర్శకంగానిలుస్తాయని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినిది మన్మోహన్ సింగ్ అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,నాయకులు బండారి బాల్రెడ్డి,మేడే శ్రీనివాస్ యాదవ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్,శనిగరం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 26 :** కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్ ను మంతని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శు క్రవారం పరామర్శించారు.కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన, కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ రిపోర్టర్ బండ సాయి శంకర్ కి ఇటీవలే ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కాగా చికిత్స పొంది ఇంటికిరాగ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు శంకేసి రవీందర్, బొమ్మగాని అనిల్ గౌడ పోల్ దాసరి సాయికుమార్, కొండా వెంకటేష్, పల్లె నారాయణ, కాపరబోయిన భాస్కర్, తోట రాజ్ కుమార్ పటేల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న

**-కరీంనగర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



చురకలు ప్రతినిధి కరీంనగర్ **డిసెంబర్ 26 :** కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథిగృహంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నా నియోజక వర్గం పూర్తిగా రైతు ఆధారిత ప్రాంత మని,ప్రజలకు వాస్తవాలు తెలియ జేయాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.2016లో జీవో నం.71 ప్రకారం ప్రారంభించిన ప్రాజెక్టును 2022 వరకు పూర్తి చేయలేదని, అంచనాలను రూ.136కోట్లకు పెంచా రని విమర్శించారు.ఎలాంటి అనుమతులు లేకుండా అప్పటి కాంట్రాక్టర్‌తో చీకటి ఒప్పందాలు చేసి పనులు ప్రారంభించారని ఆరోపించారు. కాళేశ్వరం లింక్-2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని,ధర్మపురి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని నాటి సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలు అమలుకాలేదన్నారు. అప్పటి మంత్రులు 146 గ్రామాలకు సాగునీటి గురించి ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని తెలిపారు.కాళేశ్వరం పేరుతో ఒడ్డెర జాతి ప్రజలను పోలీసులతో బెదిరించి గుట్టను ఖాళీ చేయించారని,భూములు ఇవ్వకపోతే కేసులు పెడతామని రైతులను బెదిరించారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడం తనకు తెలియదని,నిజాలు మాత్రమే మాట్లాడు తున్నానని స్పష్టం చేశారు.తాను కేవలం ఆరు నెలలుగా మంత్రిగా ఉన్నప్పటికీ, 80 మంది విద్యార్థులను పొలాస అగ్రికల్చర్ కాలేజీకి పంపించి రూ.7 కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చెల్లించామని తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ మంత్రిగా దళిత బిడ్డలను గత పాలకులు విస్మరించారని విమర్శించారు.తన రాజీనామాపై మాట్లాడే వారికి సమాధానంగా "నేను రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారు"అని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నూటికి నూరు శాతం కట్టుబడి ఉంటానని తెలిపారు.గత ప్రభుత్వ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో పడిందని, ప్రస్తుతం మా పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో తీసుకువస్తానని హామీ ఇచ్చారు.ట్రైబల్ మినిస్టర్ ద్వారా రూ.60 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చామని,వాడ-వాడ అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని తెలిపారు.మరో మూడు సంవత్సరాల్లో తాను ఇచ్చిన అభివృద్ధి హామీలు అమలు చేయకపోతే రాజీనామా చేయడానికి సిద్ధమని స్పష్టమైన సవాల్ విసిరారు.మూడు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి ఆధారంగానే ప్రజల ముందు కు వెళ్లి ఓటు అడుగుతానన్నారు. జనవరి చివరి వారం వరకు గోదావరి పుష్కరాలకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో నిధులు వెచ్చించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్మపురికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు.

# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**-99 లక్షలతో తారు రోడ్డుకు శంకుస్థాపనలు**
**-రైతులు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలి**
**-గ్రామాలల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు బిటి రోడ్లకు పడుతున్న అడుగులు**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ **డిసెంబర్ 26 :** పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలోని హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డుకు 99 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ముందుగా తుర్కల మద్దికుంట గ్రామ నాయకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..నాణ్యత ప్రమాణాలతో తుర్కల మద్దికుంట హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ దేవాలయాలకు వెళ్ళే రోడ్లను నిర్మించడం జరుగుతుంది అన్నారు. 99 లక్షల రూపాయల నిధులతో రెండు గ్రామంలో నూతన బిటి రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు అలాగే టెలెండు ప్రాంతమైన కాల్వ శ్రీరాంపూర్ వరకు కాలువ నీరు రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా రైతులతో శాస్త్రజ్ఞులతో వంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత భూములకు చక్కటి విలువ వస్తుందని తెలిపారు. సమ్మక రోడ్ల నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు సహకరించాలని అలాగే ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి 33 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరిగేలా సహకరిస్తానన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ **డిసెంబర్ 26 :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్టిపిసి కి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఐ ఎన్ టి సి నాయకుడు సయ్యద్ అహ్మద్ బాబా కుమారుడు సయ్యద్ ఫరహాన్ పెళ్లి వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కరీంనగర్ లోని కె ఎస్ ఎల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ప్రముఖ కోల్ కాంట్రాక్టర్ గఫార్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, ఫహీం సిద్దిఖీ, సయ్యద్ పాషా, అజర్ పాష, సయ్యద్



పైజాన్ ,సయ్యద్ అఫ్సాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత పై ఆరోపణలు చేస్తే

# 'పుట్ట'గతులు ఉండవు



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ **డిసెంబర్ 26 :** మా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే పుట్టగతులు ఉండవని యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హెచ్చరించారు.మాజీ జడ్పి టిసి పుట్ట మధు మరోసారి మా నాయ కులు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై గానీ, మా యువ నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు పై గానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మా నాయకులు రామ లక్ష్మణుల లాగా మంథని ప్రజలకు చేస్తున్న అభివృద్ధి మరియు సేవలను చూసి నీకు కండ్లు ఓర్వలేక పోతున్నావు అని రామగిరి,మంథని, కమన్‌పూర్,ముత్తారం మండలాల యువజన అధ్యక్షులు హెచ్చరించారు .నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు మానుకోవాలని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే రాజకీయంగా గట్టి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని, అవసరమైతే పుట్ట మధు కు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని ఘాటుగా హెచ్చరించడం జరిగింది.నాయకత్వంపై గౌరవం లేని వ్యాఖ్యలను యువత ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి రాజకీయాలు చేయాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రామగిరి మండలం యువజన అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,మంథని మండలం యువజన అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,కమాన్పూర్ మండలం యువజన అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ముత్తారం మండలం యువజన అధ్యక్షులు బక్కటట్ల వినీత్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు దాది క్రాంతి కుమార్,బూడిద రమేష్, అయిత సదన్ కుమార్ ఇరుగురల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జీఓతో

# జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

**-తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ **డిసెంబర్ 26 :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టుల ను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శు క్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భం గా ఆయన గుర్తుచేసారు.ఈ నేపథ్యం లోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్య పూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరుల కు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నా రని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేద న్నారు.వృత్తిపరమైన జర్నలిస్టులం దరికీ ఇవి వర్తిస్తాయని స్పష్టం చేసారు.ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా,గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు.నూతన జిఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్ర చారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.